# మేన్ ఇన్ బ్లాక్

రచన: శ్రీ తమ్మిశెట్టి రామరావు.

కొద్ది నిముషాల్లో విజయవాడ స్టేషన్ వచ్చేస్తోందనగా మా శ్రీమతిని లేపి పెట్టె-బేడాలు సర్ది, టైం వంక చూసుకొన్నాను. దగ్గర పదకొండు కావస్తోంది. కంపార్టుమెంటు నిండా జనం రద్దీగా వున్నారు. అందరి ముఖాల మీద డిమ్‌గా కాంతి పడుతోంది. కొందరు మాతో పాటే తిరుపతి నుండి వస్తున్నట్లున్నారు.

ఐదు నిమిషాల్లో మద్రాసు-హౌరా ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ ఆరవ నెంబరు ప్లాటు ఫారం మీదకి వచ్చి ఆగింది. జనం బిల బిల మంటూ దిగుతున్నారు. ప్లాటు ఫారం మీద మెర్క్యురీ లైట్ల కాంతి పున్నమి వెన్నెల్లా వుంది. పెట్టె బెడ్డింగ్‌తో పాటు మా శ్రీమతిని దింపాను.

సామాన్లు పట్టించుకు పోవడానికి లైసెన్సు కూలీని పిలుస్తూ సిగరెట్టు కోసం జేబులో చెయ్యి పెట్టాను. పేంటుజేబు కత్తిరించివుంది. రెండువందల రూపాయల పర్సు ఎవడో దొంగ వెధవ కొట్టేసాడు. ప్రక్క స్టేషను వరకూ చూసుకొంటునే వున్నాను. ఈ పని ఇప్పుడే జరిగింది.

అంతలో జనం చుట్టూ మూగారు. అది విని పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టారు. ఫలితం శూన్యం. అయినా పది నిముషాలు ప్లాటుఫారం మీద కాలు కాలిన పిల్లిలా తిరిగాను కాని ఆ దొంగ రాస్కెల్‌ని పట్టుకోలేక పోయాను.

“టికెట్లు జాగ్రత్తగా వున్నాయా?” ప్రశ్నించాను మా శ్రీమతిని. కొంగుముడి చూసుకొని వున్నాయంది. బ్రతికించావురా భగవంతుడా అనుకొన్నాను మనస్సులో.

“ఏమండీ? మీరేవూరు వెళ్తున్నారు?” ఎవరిదో ప్రశ్న. తలెత్తి చూశాను. మెర్క్యురీ లైట్లు కాంతిలో అతడు స్పష్టంగా కనిపించాడు.

నల్లని గోపాలకృష్ణుడిలా వున్నాడు. నల్లని ఫుల్ పాంటు మీద పచ్చని కంపెనీ బనియన్. నడుంకి వెడల్పాంటి రంగు రంగుల డిజైన్ గల బెల్టు. కాళ్ళకి నల్లని బూటు, కంటికి నల్లద్దాలు, చేతికి వాచీ, వేళ్ళకి వుంగరాలు, సైడుకి వంచిన వుంగరాలు జుట్టు, ఎఱ్ఱని పెదాల మధ్య పొగలు గక్కుతున్న సిగరెట్టు. రెండు నిముషాలు ఆ పాదమస్తకం అతణ్ణి చూశాను. మా శ్రీమతి ఒంటి చుట్టూ చీరకొంగు కప్పుకుంది సభ్యతకోసం.

మళ్ళీ అన్నాడు “ఏమండీ! మీరేవూరు వెళ్తున్నారు”?

“ఈ వూరేనండీ?” అన్నాను తడబడుతున్న మాటల్తో.

“అయితే ఇక్కడే వుండిపోయారేం?” మళ్ళీ ప్రశ్న.

“ఎవడో దొంగ రాస్కెల్ పర్సుకొట్టేశాడండి కాళ్ళాడక ఇలా చతికిలబడ్డాం” జవాబిచ్చాను.

ఆ విషయమే అడుగుదామని ఇందాకటినుంచి అనుకొన్నాను. పాపం! మీరు లేచిన వేళా విశేషం బావుండ లేనట్టుంది. అయాం వెరీ సారీ! మీ ఇల్లిక్కడికెంతదూరం వుంటుందండి” లాస్టు దమ్ములాగి సిగరెట్టు క్రిందపడేసి బూటుకాలితో రాస్తూ అన్నాడు.

“కొత్తపేటండి, ఆంజనేయ వాగులో మా ఇల్లు.” అలా మాటను తుంచేసి అన్నాను.

“జరిగిందానికి చింతిస్తూ కూర్చుంటే లాభం లేదండీ అయిందేదో అయింది, మీదగ్గర రిక్షా ఖర్చులుకూడా లేనట్టుంది. మరేం అనుకోకండి, ఈ ఐదు రూపాయలు వుంచుకోండి? టికెట్సు లేకపోతే చెప్పండి స్టేషను మాస్టరు నాకు తెలిసినవాడే.” పరాయి వ్యక్తులమీద ఏదో ఆప్యాయత కనబరుస్తున్న ధోరణి అతనిది.

"పరవాలేదండీ?" అన్నాను. ఐదు రూపాయల నోటు తీసుకోకుండా.

"అయితే భరవాలేదు. మళ్ళీ కలుద్దాం వస్తాను" అంటూ బూట్లు టక టక లాడించుకొంటూ వెళ్ళి పోయాడు.

ఆ తర్వాత మా శ్రీమతి గుండెల్లోంచి కొండంత బరువు దించుకొన్నట్లు ఒక నిటూర్పువిడిచింది.

అతణ్ణి చూశావా? అన్నాను మా శ్రీమతికేసి చూస్తూ. లేదని తల అడ్డంగా తిప్పంది. అదోలానావంక చూస్తూ.

"హెల్పింగ్ నేచర్ గల మనిషిలావున్నాడు" అన్నాను.

అది సరేలెండి. "మనం ఇంక బయలుదేరుదామా" అంది. పోయినడబ్బు పోయిందిగాని ఇంకా ఈప్లాటు ఫారమ్మీద పడిగాపులేమిటన్న ధోరణిలో.

రైపెన్సు కూలీని పిలిచాను. ఎలాగైతేనేం బయట పడి ఓ రిక్షాలో ఇల్లు చేరగలిగాం.

చాలా రోజులు గడచిపోయాయి. ఆ రోజు ఆదివారం వైజాగ్ నుండి వచ్చిన మా ఫ్రెండుకి గాంధిహిల్ చూపించడానికి తీసుకవచ్చాను. గాంధీ స్థూపం, లైబ్రరి, వగైరా చూపించిన తర్వాత, రెండు రైలు టికెట్సు కొనడానికి ఆఫీసు బుకింగ్ కివచ్చాను. ఆ రోజు ఆదివారం చాలా మంది చూడ్డానికివచ్చినవాళ్ళు రైలు టికెట్సు కోసం 'క్యూ'లోనుంచున్నారు.

గాంధీహిల్ మీద స్థూపం చుట్టూ చిన్న రైలుబండి తిరుగుతుంది. దానిమీద కూర్చుంటేచాలు. విజయవాడ చాలామట్టుకు చుట్టూ కనిపిస్తుంది. ముఖ్యంగా చిన్న పిల్లలకోసం వేశారు. సరదాగా పెద్దవాళ్ళుకూడా ఎక్కుతుంటారు.

క్యూలో నాకు సుపరిచితమైన వ్యక్తిలా కనిపించాడు. నవ్వుతూ పల్కరిస్తున్న ఒక ఆసామి. అడ్రస్సునుబట్టి పోల్చుకున్నాను క్షణంలో.

"బావున్నారా?" అన్నాడు దగ్గరకివచ్చి భుజంతడుతూ. "ఎంత కలుపుగోరు మనిషితడు ఎంతకైన తగిన వాడే" అనుకున్నాను మనస్సులో. పైకి "బాగానే వున్నామండీ" అన్నాను.

"ఏమిటండీ మీరూ చిన్నపిల్లలా ట్రైనెక్కుతారా?" అన్నాడు చమత్కారంగా.

అబ్బే అదికాదండీ! మా ఫ్రెండు ఒకడు వస్తేను. సరదాగా ... మాట నాపేశాను.

"అయితే వుండండి టికెట్సు తీసుకొస్తాను ముగ్గురం ఆలా సరదాగా తిరిగొద్దాం" అంటూ తన జేబులోంచి టికెట్సుకోసం డబ్బులు తీసాడు. మొహమాటంగా చూస్తూ నిల్చుండి పోయాను నేను.

ట్రైన్ లో కూర్చున్నాక అందుకున్నాడు.

"మీ పేరేమిటండి? ఆ రోజు స్టేషన్ లో అడగడం మర్చి పోయాను"

"కామేశ్వరావండీ"

"ఏం జేస్తున్నారు?"

"జ్వాల, పత్రికాఫీసులో చీఫ్ అకౌంటెంట్ గా చేస్తున్నానండీ."

అలాగా! మీ పత్రిక చాలా గొప్పదండి. వారం వారం చూస్తుంటాను గుండెల్ని కదిలించే గేయాలు, మేధస్సుని పెంచే వ్యాసాలూ, మీ పత్రిక ముఖ్యోద్దేశం దేశంలోని కుళ్ళుని, అవినీతిని, లంచగొండితనాని, ఎత్తి చూపడమేననుకుంటాను. ఆ మధ్య ఎవరో దొంగల ముఠా నాయకుడి ఫోటో వేసి చాటంతదాని గురించి ప్రకటించారు. పత్రికలు ఎత్తి చూపుతున్నంత మాత్రాన లాభంలేదండి. ప్రభుత్వం గట్టి చర్యతీసుకోవాలి"

(తరువాయి 87వ పేజిలో)

"పిచ్చిమారాజు"

దర్శకులు శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యాన జగపతి స్టాఫ్ ఎంటర్ ప్రైజెస్ వారికై రూపు దిద్దుకుంటున్న "పిచ్చిమారాజు" వర్ణచిత్రం దాదాపు 12 రీళ్లు పూర్తి అయింది. ఇది జగపతి సంస్థ ఉద్యోగుల సహాయార్థం వారిచేతనే నిర్మింపబడుతున్న చిత్రం.

ఆచార్య ఆత్రేయచే కూర్చబడిన ఆరు పాటలలో మూడు పాటలు ఇదివరలోనే చిత్రీకరింపబడినవి. చిత్రీకరింపబడిన మూడు పాటలు మూడు విభిన్న తరహాలలో కనిపిస్తాయి. ఒకటి ప్రధాన భూమికలు ధరిస్తున్న శోభన్ మంజుల మీద చిత్రీకరింపబడినది. గాయనీ గాయకులు పి. సుశీల. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం. రెండవది శోభన్‌బాబు, రాజబాబు, కలిసి అల్లురామలింగయ్య, ధూళిపాళను ఏడిపిస్తూ పాడిన పాట. ప్లేబాక్ గాయకులు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం. మూడవ పాట సుశీల పాడినది. ఈ పాట చిత్రణలో శోభన్‌బాబు సమక్షంలో జయమాలిని మరి పన్నెండు వెన్నెల విసనకర్రలతో కలిసి యువకుల మనస్సును ఊరిస్తూ చేసే నృత్యం కనబడుతుంది.

ఈ చిత్రానికి మాటలు: సత్యానంద్, పాటలు: ఆత్రేయ, సంగీతం: కె. వి. మహాదేవన్, ఫోటోగ్రఫీ: ఎస్. వెంకటరత్నం, కళ: ఎస్. కృష్ణరావు, కూర్పు: ఎ. సంజీవి, నృత్యాలు: హీరాలాల్. దర్శకుడు: వి. బి. రాజేంద్రప్రసాద్. సహాయ దర్శకుడు: భీమేశ్వరరావు.

శ్రీయుతులు పి. ఎన్. రామమూర్తి మరి ఎనిమిదిమంది భాగస్వాములుగా ఉన్న ఉద్యోగుల నిర్మాణంలో తయారవుతున్న ఈ చిత్రంయొక్క నటీ నటవర్గంలో ఇంకా ఎస్. వరలక్ష్మి, అంజలిదేవి, రావు గోపాలరావు, కె. వి. చలం, సాక్షి రంగారావు, ముక్కామల, హలం ముఖ్యగు వారున్నారు.

భారత సినీజగత్తులోనే కేవలం ఉద్యోగుల సహాయార్థం నిర్మింపబడుతున్న చిత్రం ఇదే మొదటిదని చెప్పవచ్చు. వృత్తిపట్ల అచంచల శ్రద్ధాసక్తులు కలిగి విశ్వాసంతో పనిచేస్తే కలిగే ఫలితం ఎప్పుడూ మనకు లాభదాయకంగానే ఉంటుంది అని ఈ చిత్ర నిర్మాణం నిరూపిస్తుంది.

(3)

(28-వ పేజీ తరువాయి)

అతడు మా పత్రిక గురించి పొగిడినందుకు నాకు సంతోషంగావుంది. కాని ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాడు. ఇతడే అపోజిషన్ పార్టీ లీడరు కాదు కదా?

ఆ మాటే నవ్వుతూ ఆతణ్ణి అడిగాను.

అతనికి పార్టీ అంటేనే తలనొప్పంట. ఆ టాపిక్ తీసుకురావద్దన్నాడు.

టాక్సీ చుట్టూ తిరిగివచ్చింది. మాటల్లోపడి మా ఫ్రెండుకి ఏమీ విడమరచి సిటీ గురించి చెప్పలేకపోయాను, అతడు ఏమేమి చూసాడో ఏమో.

గేటు దాటివచ్చి కొంతసేపు పార్కులో కూర్చున్నాము. మాటల మధ్యలో పేరు అడిగాను ఏదో చెప్పాడు. వుద్యోగం అడిగాను, అతడికి వుద్యోగం చేయడం ఇష్టంలేదట. బోలెడంత డబ్బుందట. తల్లిదండ్రులకి ఒకడే సంతానమట.

చాలా సేపు మాట్లాడుకున్నాము. అతడికి స్వదేశ సంగతులేకాదు విదేశ సంగతులుకూడా బాగా తెలుసు.

అతడి మాటల్లోని స్వచ్ఛత, నీతి-నిజాయితీ నన్ను ఆకట్టుకొన్నాయి. ఇతడితో పరిచయం చాలా బాగుందనుకొన్నాను. ఏది ఏమైనా అతణ్ణి గురించి నా మనస్సులో ఒక గిరిగీసుకొన్నాను. అంతే. టక టక లాడించుకొంటూ వెళ్ళిపోయాడు. ఆ తర్వాత ఆయన ఒకసారి సూపర్ బజార్‌లోను, మరోసారి లీలామహల్ సెంటర్లోనూ కలుసుకోవడం జరిగింది. మా పరిచయం మరింత బలపడింది కూడాను.

★ ★ ★

చాన్నాళ్ళబట్టి హిందీ సినిమా చూళ్ళేదని మా శ్రీమతి ప్రతిరోజూ సతాయించడం మొదలుపెట్టింది. సరే రేపు ఆదివారం రెడీగావుండు, ఫస్టుషోకి తీసుకు వెళ్తానని భరోసాఇచ్చాను, అలాగే ఆదివారంవచ్చింది. మా ఆవిడ రెడీగా తయారైంది. "ఏ థియేటర్‌కి వెళదాం" అన్నాను.

ఆవిడ అంతకు ముందే సెలక్టు చేసుకుందేమో.

'చోర్ మఖాయేచోర్" బావుందంటండి. పక్కింటి ప్రమీల చెప్పింది, దానికి వెళ్దాం అంది సరేనన్నాను.

లీలామహల్ సెంటర్లో సిటీ బస్సు దిగి రిక్షా ఎక్కాం. రిక్షా బిసెంటురోడ్డు మీద సైలెంటుగాపోతోంది. అంతలోనే అంతరాయం వచ్చినట్లుగా ఆగిపోయింది కొంతదూరం వచ్చాక. లక్ష్మీ టాకీస్, సెంటర్లో జనం గుంపుగావున్నారు. పోలీసులు, సబ్ ఇన్‌స్పెక్టరు ఎవర్నో బేడీలువేసి తీసికెల్తున్నారు. మాప్రక్కనుండి పోతున్న వారిని అడిగాను. "సేట్ సుందరలాల్ కొట్లో నగలు చోరిచేస్తూదొరికిపోయాడటండీ!" అని చెప్పాడు.

పోలీసులు దగ్గరౌన్నారు. వాళ్ళ మధ్యనున్న వ్యక్తి తలవంచుకొని నడుస్తున్నాడు. చేతికి బేడీలువున్నాయి. నేను పోల్చుకున్నాను. భగవాన్! ఏమిటీ విపరీతం! అతడుకాదు కదా! నా తలగిర్రుని తిరిగిపోతోంది.

ఆ మాటే మా శ్రీమతితో అన్నాను.

"మీ చేదస్తం మరీ బావుంది. నల్లనివన్నీ నీళ్ళు, తెల్లనివన్నీ పాలు అనుకున్నారా? నేను అప్పుడే అనుకున్నాను. వీడు దొంగ వెధవైవుంటాడనీ, మీ పర్సు కూడా వీడే కొట్టేసి వుంటాడు" అంది.

నా మెదడు మొద్దుబారిపోయింది, మనసులో పీడోక మేన్ ఇన్ బ్లాక్ అనుకున్నాను అంతే, రిక్షాముందుకు కదిలింది.

★ ★ ★ ★


# యునైటెడ్ ఇండస్ట్రీస్

ఫోన్ : 32892

(శ్రీవత్సా ఇండస్ట్రియల్ ఎస్టేట్)

మేట్టుపాలయం రోడ్డు : : కోయంబత్తూరు-641030.

పంపుసెట్టుల విడిభాగములు, ఫుట్ వాల్వ్స్, చెక్ వాల్వ్స్ ప్లేంజస్ మొదలైనవాటిని తయారించువారు.

మేము రఫ్ కేస్టింగ్స్‌నే కాక, ఫ్లాంజన్‌ను, వారివారి డ్రాయింగ్స్‌కు, తగినట్లు, చిన్నవైనా, పెద్దదైనా, ఆర్డరు ప్రకారం తయారించుతాము.

దయచేసి మాతో సంప్రదించండి, తేదా పూర్తివివరాలకు వ్రాయండి. మీకు ఉచితముగా అన్ని వివరములూ తెలుపుతాము.

: వివరములకు :

ఫోన్ : 30337

సాము నిలయం

వి. కె. కె. మెనన్ రోడ్డు : : కోయంబత్తూరు-641018.